క్లుప్తంగా

కీచక ఉపాధ్యాయుడికి కఠిన శిక్ష విధించాలి



ఎస్పీ అఖిల్ మహాజన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏబీవీపీ నాయకులు

సిరిసిల్లటౌన్: పాఠశాలలు, విద్యాసంస్థల్లో కచ్చితంగా ఫిర్యాదు బాక్సులు నమోదు చేయాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కోకన్వీనర్ మారవేని రంజిత్‌కుమార్ కోరారు. మంగళవారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్‌కు వినతిపత్రాలు అందించి మాట్లాడారు. సిరిసిల్లలోని కీచక ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాధికారి నిర్లక్ష్యం వీడి విద్యాసంస్థలపై నిత్య పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు లోపెల్లి రాజు, సామనపల్లి ప్రశాంత్, ఎలగందుల శ్రీనివాస్, పూజం కార్తీక్, నవీన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కీచక ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు మల్లారపు ప్రశాంత్, కూర రాకేశ్, సాయి, భరత్, శివ, ప్రణయ్ తదితరులున్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న మనోహర్ రెడ్డి

వేములవాడరూరల్: తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. వేములవాడ రూరల్ మండలం వట్టెంల, శాత్రాజుపల్లిలోని కొనుగోలు కేంద్రంలో సోమవారం రాత్రి కురిసిన అకాలవర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లాల వద్ద ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్యాక్స్ డైరెక్టర్ రాజయ్య, మ్యాకల శ్రీనివాస్, సతీశ్ రెడ్డి, గుడిసె అనిల్, బాలయ్య, సాయి గౌడ్, స్వామిరెడ్డి, మధుసూదన్, శ్రీనివాస్, రాజి రెడ్డి తదితరులున్నారు.

సమాచారం పక్కాగా నమోదు చేయాలి

సిరిసిల్ల: గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే ఆశ వర్కర్లు ఆరోగ్య సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.వసంతరావు అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆఫీస్‌లో మంగళవారం ఆశ వర్కర్లకు రిజిస్టర్లు పంపిణీ చేశారు. క్షేత్రస్థాయిలో పని చేసే ఆశ వర్కర్లు ప్రజల ఆరోగ్య పరిస్థితులను గమనిస్తూ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రజిత, రాజగోపాల్, ఎన్‌హెచ్‌ఎం ఉమాదేవి పాల్గొన్నారు.

అసైన్డ్ భూములు ఇప్పించాలి

ముస్తాబాద్: వెంకట్రావుపల్లెలో 30 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములు ఇప్పించాలని తుర్కకాశి నాయకులు తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

లేబర్ వెల్ఫేర్ బోర్డు సేవలందించాలి

బోయినపల్లి: జిల్లాలో రెండు నెలలుగా లేబర్ వెల్ఫేర్ బోర్డు సేవలు నిలిచిపోవడంతో భవన నిర్మాణ రంగం కార్మికులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని సీఐటీయూ జిల్లా భవన నిర్మాణ సంఘం కార్యదర్శి గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడారు. కొత్త లేబర్ కార్డులు లేక, పాతవి రెన్యువల్ కాక పలువురు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే లేబర్ వెల్ఫేర్ బోర్డు సేవలు వినియోగంలోకి తేవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు బొజ్జ శ్రీను, బొడ్డు రాజలింగం, అంజయ్య, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

ఎల్లారెడ్డిపేట: బీజేపీ సభ్యత్వ నమోదుకు అన్నివర్గాల ప్రజల నుంచి స్పందన వస్తుందని మండల బీజేపీ సభ్యత్వ ఇన్‌చార్జి చందుపట్ల లక్ష్మారెడ్డి అన్నారు. తిమ్మాపూర్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు మంగళవారం నిర్వహించారు. ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాదవత్ రవీందర్‌నాయక్, ప్రకాశ్, ప్రశాంత్, సత్తయ్య, నవీన్, సతీశ్, రాజు, శేఖర్, భరత్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మకాలనీలో గ్రామస్తులు నీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. తరచూ మిషన్ భగీరథ పైపులు పగిలి నీటి సరఫరా నిలిచిపోతోందని ఆరోపిస్తున్నారు. నీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంగళవారం డిమాండ్ చేశారు. స్పందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) అధికారులతో మాట్లాడి పాత బోర్లను పునఃప్రారంభించడం బోర్లు లేని ప్రాంతంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

హైలెవల్ వంతెనకు మోక్షం

- తీరనున్న మూడపల్లి వాసుల కష్టాలు
- బ్రిడ్జి నిర్మాణానికి రూ.80లక్షలు మంజూరు
- హర్షం వ్యక్తంచేస్తున్న గ్రామస్తులు



మూడపల్లిలో వాగు నుంచి ఉధృతంగా పారుతున్న వరద నీరు (ఫైల్)

చందుర్తి: వర్షంపడితే చాలు ఆ గ్రామం నుంచి రోడ్డు ఎక్కాలంటే వరద నీటితో లోలెవల్ వంతెన దాటడం కష్టంగా మారింది. ఏళ్ల తరబడి వర్షాకాలంలో తిప్పలు పడుతున్న గ్రామస్తుల కష్టాలు ఇక తీరనున్నాయి. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హై లెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరుచేయించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పదేళ్లుగా తిప్పలు

మండలంలోని మూడపల్లికి వెళ్లాలంటే ఆర్‌అండ్‌బీ రోడ్డు అనుకొని ఉన్న లోలెవల్ వంతెన దాటాల్సిందే. చిన్నపాటి వర్షం కురిసినా చందుర్తి మండలకేంద్రంలో 450 ట్యాంకు మత్తడి నీటితో పాటు ఎల్లంపల్లి ప్రాజెక్టు పథకం రెండో దశలో భాగంగా నిర్మించిన కాలువలు, చెరువుల మత్తడి ద్వారా వచ్చే నీటితో ఒర్రె ఉధృతిగా ప్రవహిస్తోంది. దీంతో వర్షం పడితే గ్రామం నుంచి ఒర్రె దాటడం కష్టంగా ఉండేది. దీంతో రెండు మూడు రోజులు గ్రామం నుంచి బయటకు రాకపోకలు నిలిచిపోయేవి. దీంతో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.

ఇబ్బందులు తప్పుతాయి



35 ఏళ్ల క్రితం నిర్మించిన కల్వర్టుతో ఏటా వర్షాకాలం వచ్చిందంటే గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంనుంచి బయటకు వెళ్లడం కష్టంగా ఉండేది. నిధులు మంజూరు కావడంతో గ్రామస్తుల ఇబ్బందులు తొలగుతాయి. ఇక సలువుగా రాకపోకలు సాగించవచ్చు.

– నీరటి శ్రీనివాస్, మాల మహానాడు నాయకుడు, చందుర్తి

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



ఏళ్ల తరబడి వరద సమస్యతో గ్రామస్తులు ఇబ్బంది పడ్డారు. వరద ఉధృతికి రాకపోకలు నిలిచిపోయేవి. సమస్య పరిష్కారానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిధులు మంజూరు చేయించడం ఆనదంగా ఉంది. ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు.

– అల్లూరి తిరుపతిరెడ్డి, రైతు, మూడపల్లి

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



సిరిసిల్ల అర్బన్: మాట్లాడుతున్న దేవదాస్



బోయినపల్లి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సిరిసిల్ల అర్బన్: పట్టణంలో బుధవారం జరిగే మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కత్తెర దేవదాస్ అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి మాదిగలు, మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు. కార్యక్రమానికి మంత్రి దామోదర రాజనరసింహ, మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆవునూరి వెంకట రాములు, నారన్న, లింగంపల్లి సత్యనారాయణ, గడ్డం కిరణ్, నేదూరి లక్ష్మణ్, మంద నరేశ్, సురేందర్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: జిల్లా కేంద్రంలోని జరిగే ఆత్మ గౌరవ సభ విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాన్ని మండలకేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, మండల అధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్, రాములు, రవీందర్, కొట్టెపెల్లి సుధాకర్, రమేశ్, తిరుపతి, నేదురు బాబు, మల్లారపు చందు, నరేశ్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: మాదిగ, మాదిగ ఉప కులాల ఆత్మగౌరవ సభను విజవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ అన్నారు. రాచర్లతిమ్మాపూర్, బాకూర్‌పల్లి తండా, దుమాల, అక్కపల్లి గ్రామాల్లో ఆత్మగౌరవ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు దేవదాస్, కిషన్, రాజు, నర్సయ్య, మల్లేష్, ఎల్లయ్య, భాస్కర్, దేవరాజు తదితరులున్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

తంగళ్లపల్లి: హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సోమ నాగరాజు అన్నారు. మంగళవారం నేరెళ్ల సింగిల్విండో చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. హమాలీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పంతం రవి మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలన్నారు. పనిచేస్తున్న చోట మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం బుధవారం కలెక్టర్‌ను కలిసి విన్నవించనున్నట్లు పేర్కొన్నారు. హమాలీ సంఘం జిల్లా నాయకులు బచ్చుపల్లి శంకర్, పిట్టల బాలయ్య, రాజనర్సు, శంకరన్న తదితరులు పాల్గొన్నారు.

ఫలితాల సాధనపై దృష్టిసారించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈవో శ్రీనివాస్

చందుర్తి: ఇంటర్మీడియట్ ఫలితాలపై అధ్యాపకులు దృష్టిసారించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై.శ్రీనివాస్ కోరారు. మంగళవారం చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చేలా చూడాలన్నారు. కళాశాలలో సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



ఇల్లంతకుంట : కందికట్కూర్‌లో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు



తంగళ్లపల్లి: నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఇల్లంతకుంట: డీఏ, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ మండలంలోని పలు పాఠశాలల్లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఇల్లంతకుంట, కందికట్కూర్, గాలిపెల్లి, వల్లంపట్ల, తదితర పాఠశాలల్లో నిరసన తెలిపారు. నవంబర్ 5న జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని, 23న చలో ఇందిరాపార్క్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి ఉపాధ్యాయులున్నారు.

బోయినపల్లి: పెండింగ్‌లో ఉన్న డీఏలపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఈ నెల 26న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో వెల్లడించాలని, పీఆర్సీ వెంటనే ప్రకటించాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు గళికంటి శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్షలో భాగంగా జిల్లాలోని పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపగా, ఆయన మండలంలోని నర్సింగాపూర్ హైస్కూల్‌లో చేపట్టిన నిరసనలో పాల్గొన్నారు. సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 23న చేపట్టే చలో ఇందిరాపార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి జగన్‌మోహన్, జిల్లా నాయకులు గిరిధర్, వెంకటరెడ్డి, మండలబాధ్యులు ఆర్.ప్రవీణ్‌కుమార్, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీపీయూఎస్ ఆధ్వర్యంలో అంకుషాపూర్ పాఠశాలలో భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోనరావుపేట: ఉపాధ్యాయుల డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లుల పరిష్కారం కోరుతూ నిర్వహించనున్న ధర్మాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉచ్చిడి పద్మారెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

సాంకేతిక సాగుపై అవగాహన

కోనరావుపేట: మామిడిపల్లిలో అక్రాట్ ప్రాజెక్ట్ కింద వ్యవసాయ సాంకేతికతలను రైతులకు చేరువ చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై రైతుల సందర్శన సమావేశం నిర్వహించారు. రైతులకు సాంకేతిక వ్యవసాయ పద్ధతులపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో రైతులు సాగుచేస్తున్న పంటలను పరిశీలించారు. మంగళ్లపల్లి, మామిడిపల్లి, రామయ్యపేట, శ్రీరాములపల్లి, కోనరావుపేట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆరుగురిపై వీధికుక్కల దాడి

వేములవాడఅర్బన్: పట్టణంలోని అంజనీనగర్‌లో మంగళవారం వీధికుక్కలు దాడి చేసి ఆరుగురిని గాయపర్చాయి. కుక్కలదాడిలో బాబు, అయాన్, సాయి, నవీన్ తదితరులు గాయపడినట్లు స్థానికులు తెలిపారు. వీరికి వేములవాడ ఏరియా ఆస్పత్రిలో చికిత్స అందిచారు.

ఎల్లారెడ్డిపేటలో చిన్నారిపై..

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని బీసీ కాలనీలో బోడ హర్దిక్ (4) చిన్నారిపై మంగళవారం వీధి కుక్క దాడిచేసింది. ఇంటి వద్ద ఆడుకుంటున్న హర్దిక్‌పై వీధికుక్క దాడిచేసి గాయపరిచిందని తండ్రి శ్రీనివాస్ తెలిపాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మేజర్ పంచాయతీలో వీధి కుక్కల బెడద ఎక్కువైందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఘన నివాళి



కోనరావుపేట: నిమ్మపల్లిలో కుమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించిన నాయకులు

వేములవాడఅర్బన్: పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో కుమురం భీం జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

కోనరావుపేట: నిమ్మపల్లిలో కుమురం భీం జయంతిని నిర్వహించారు. లైవ్ జిల్లా అధ్యక్షుడు బానోత్ నరేశ్‌నాయక్ మాట్లాడారు. జిల్లా మీడియా ఇన్‌చార్జి రాజునాయక్, గిరిజన నాయకులు వాల్యానాయక్, మోహన్, కిషన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు కార్యాలయంలో భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరస కృష్ణహరి, అందె సుభాశ్, సీత్యానాయక్, జబ్బర్, బాల్‌రెడ్డి, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రంలో తొమ్మిది విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్స్‌లర్ల నియామకాల్లో దళితులకు ప్రాధాన్యతనిచ్చినందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు మచ్చ రాజేశం, బీసీసెల్ అధ్యక్షుడు ఎలగందుల ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ జమాల్, అంతగిరి వినయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

● అయోడైజ్డ్ ఉప్పు వినియోగించాలి

సిరిసిల్ల: అయోడైజ్డ్ ఉప్పు వినియోగించాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు వస్తాయని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రాజగోపాల్ అన్నారు. చీర్లవంచ పీహెచ్‌సీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అయోడైజ్డ్ ఉప్పు ఆవశ్యతకపై మంగవారం వివరించారు. భారత ప్రభుత్వం, ఆరోగ్య–కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ×గ్లోబల్ అయోడిన్ డెఫిషియెన్సీ డిజార్డర్స్ ప్రివెన్షన్ డే× ను నిర్వహించాలని, జిల్లాలో అవగాహన కల్పించేందుకు వారం రోజుల పాటు వివిధ కార్యకలాపాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ రజిత, పీహెచ్‌సీ డాక్టర్ రామకృష్ణ, డీపీవో ఉమాదేవి, డిప్యూటీ డీఎంవో రాజ్‌కుమార్, సీహెచ్‌వోలు సత్యనారాయణ, బాలచంద్రం, పాఠశాల హెచ్‌ఎం రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ కవిత, అసిస్టెంట్లు మహేశ్‌గౌడ్, రమేశ్, పద్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

● ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. యువ మోర్చా మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో హిందువులపై, దేవతా విగ్రహాలపై దాడులు చేస్తూ. హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం దేవాలయాలపై దాడులు చేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు మార్పు దయాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం

ఇల్లంతకుంట: మండలంలోని దాచారం, పెద్ద లింగాపురం, సిరికొండ గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. చేతికొచ్చిన వరి పంట నేలవాలడంతో రైతులు పలుమాల రవి, జాప వెంకట్ రెడ్డి, తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.



సిరిసిల్ల: వేములవాడ మండల ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన మున్సిపల్ పార్క్ పట్టణవాసులకు ఆహ్లాదం పంచుతోంది. చాలామంది ప్రజలు పార్క్‌కు వస్తుండగా వాహనాల పార్కింగ్‌కు స్థలం లేక రద్దీగా మారుతుంది. వాకింగ్ చేసే వారు, సేద తీరేవారికి వాహనాల పార్కింగ్ సమస్య ఎదురవుతోంది. మండల సముదాయంలోకి వచ్చే ప్రజలకు అసౌకర్యంగా ఉంది. మున్సిపల్ అధికారులు స్పందించి వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : సంపత్ రెడ్డి, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్, వేములవాడ, సెల్ నంబర్ : 80085 78958

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్ విండో చైర్మన్ రాంమోహన్‌రావు

కోనరావుపేట: గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలని సింగిల్ విండో చైర్మన్ సంకినేని రాంమోహన్‌రావు కోరారు. మండలంలోని కొలనూర్, నాగారంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులను దళారుల బెడద నుంచి కాపాడి మద్దతు ధర అందించేందుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైస్‌చైర్మన్ కాశవేని మహేశ్, డైరెక్టర్ గోపాడి జ్యోతి, నాయకులు వీరవేణి తిరుపతి, సీఈవో రాజేశం, రైతుకమిటీ నాయకులు దుంపెట నాగరాజు, ప్రకాశ్, చంద్రయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులూ.. జర జాగ్రత్త



చెక్కపల్లి బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

- పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఆటోమెటిక్ సీసీ కెమెరాలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా
- వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్

వేములవాడఅర్బన్: వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ జాం రోజురోజుకూ పెరుగుతుంది. దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు ట్రాఫిక్ జాంతో పడుతున్న ఇబ్బందులను పోలీసుశాఖ గుర్తించి వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ఆటోమెటిక్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాహనదారులు ఇష్టారీతిగా ప్రయాణించడం, పార్కింగ్ చేయడం, నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాల నుంచి రక్షించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. వేములవాడలోని ప్రధాన కూడల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై ఆటోమెటిక్ వాహనాల నెంబర్ ఆధారంగా ఆన్‌లైన్‌లో జరిమానాలు విధిస్తున్నారు. దీంతో వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంది.

ఈ ప్రాంతాల్లో ఏర్పాటు

పట్టణంలోని చెక్కపల్లి రోడ్డు తెలంగాణ చౌక్, అమరవీరుల స్తూపం వద్ద వద్ద ఆటోమెటిక్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆటోమెటిక్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఆలయం ప్రాంతంలో కూడా వాహనాల రద్దీ, ఇష్టారీతిగా పార్కింగ్ చేస్తున్న కూడళ్లను గుర్తించారు. ఈ ప్రాంతంలో కూడా త్వరలోనే ఆటోమెటిక్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, సురక్షితంగా గమ్యాలకు చేరడం కోసం పోలీసుశాఖ ఈ ప్రయత్నం చేసినట్లు తెలిపారు.

ఆన్‌లైన్‌లో జరిమానా

పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే వాహన నెంబర్ ఆధారంగా ఆన్‌లైన్‌లో నేరుగా జరిమానా వస్తుంది. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం రూ.200, రాంగ్ రూట్ ప్రయాణం రూ.100, ఒకే వాహనంపై ముగ్గురు డ్రైవింగ్ చేస్తే రూ.1200, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే రూ. వెయ్యి జరిమాన పడుతుంది. నిబంధనలు పాటించని వాహనదారులను ఆటోమెటిక్ సీసీ కెమెరాలు గుర్తిస్తుండగా జరిమానా విధించనున్నారు.

ప్రధాన కూడళ్లలో ఏర్పాటు



ఎస్పీ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణంలోని రెండు ప్రధాన కూడళ్లలో ఆటోమెటిక్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధిస్తున్నాం. పట్టణంలోని మిగతా రద్దీగా ఉన్న ప్రాంతంలోనూ ఆటోమెటిక్ సీసీ కెమెరాలను త్వరలోనే ఏర్పాటు చేస్తాం. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

– వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్

సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట: గ్రామాల్లో నిర్వహించే పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి మండల రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాచర్లతిమ్మాపూర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఇటీవల పశువుల్లో కాళ్లు, గొంతు సంబంధిత వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని సకాంలో గుర్తించి వైద్యం అందిస్తే వ్యాధులు న యం అవుతాయన్నారు. మండల పశువైద్యాధికారి రేణుక, వైద్యులు రాహుల్, సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఇల్లంతకుంట: పత్తికుంటపల్లెకు చెందిన ఓరుగంటి అనిల్ మంగళవారం ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. అనిల్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించి నట్లు ఎస్సై పేర్కొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా:
9951602934, 9010610963
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
సిరిసిల్ల : రఘు - 7331119957
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899